విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 12 ఏప్రిల్ 2025		8 పేజీలు

రేషన్ రాబందులు

- బాపట్ల జిల్లాలో పెట్రేగుతున్న రేషన్ మాఫియా
- పట్టపగలు అక్రమంగా బియ్యం తరలింపు
- అధికార పార్టీ నేతలకు నెలకు రూ.10 నుంచి 15 లక్షలు మాముళ్లు
- సరిహద్దులు పంచుకున్న ముఠా
- రెండు రోజుల వ్యవధిలో రెండు చోట్ల పట్టుబడిన బియ్యం
- కూటమి సర్కార్‌పై విమర్శలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : జిల్లాలో రేషన్ రాబందులు పెట్రేగిపోతున్నారు. బాపట్ల జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మాఫియాకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పట్టపగలు వందల సంఖ్యలో లారీల్లో రేషన్ బియాన్ని తరలిస్తూ అధికారులకు సవాల్ విసురుతున్నారు. అధికార పార్టీ నేతల అండతో విచ్చలవిడితనంగా మారింది. పేదల బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ కోట్లు కూడగడుతున్నారు. ఏ ఒక్కరూ ఆకలితో పస్తూ ఉండకూడదు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భారాన్ని భరించి ప్రతి తెల్లరేషన్ కార్డుదారులందరీకి ఇంటింటికి రేషన్ బియ్యాన్ని అందిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో రేషన్ బియ్యం అక్రమార్కులకు వరంగా మారింది. కొన్నిచోట్ల కార్డుదారులకు బియ్యం బదులు డబ్బులు ఇచ్చి పంపిచేస్తున్నారు. ప్రజల నుంచి భారీగా రేషన్ బియ్యాన్ని సేకరించి ఒక చోట చేర్చి వాహనాల్లో జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుంచి వందల కొద్ది బస్తాల్లో రేషన్ బియ్యం సరిహద్దులు దాటిస్తున్నారు.

- జిల్లాలోని చీరాల వైపు నుంచి పర్చూరు వైపు 200 బస్తాలతో వెళుతున్న లారీని కారంచేడు ఎస్సై వెంకట్రావు మంగళవారం అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు మిగతా 2 లో ...

మహనీయుల ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిలో ప్రముఖుల పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా అనేక కార్యక్రమలను అమలు చేస్తున్నాయని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో బీసీ కార్పోరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలు, కాపు లబ్దిదారులకు మెగా రుణ మేళా, యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మిగతా 2 లో ...

రాష్ట్రంలో కస్తూర్భా బాలికా విద్యాలయాలు

- జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా నిర్వహిస్తాం
- అద్దంకి నియోజకవర్గ పరిధిలో రూ.3 కోట్లతో రెండు విద్యాలయాలు
- ప్రైవేటు స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - బల్లికురవ : దశాబ్దాల క్రితమే మహిళల విద్య కొరకు అలుపెరగని పోరాటం చేసిన జ్యోతీరావు పూలే, సావిత్రీబాయిల ఆదర్శంగా రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటుపల్లి, సంతమాగులూరు మండలంలోని ఏల్చూరులలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్లికురవ సంతమాగులూరు మండలాలలోని సుమారు రూ. 3 కోట్లతో మిగతా 2 లో ...

అడుగంటేంత వరకు చలనం లేదా..?

- జిల్లా కేంద్రంలో తాగునీరు సరఫరా చేయకపోవటం సిగ్గుచేటు
- తాగునీటి చెరువు పరిశీలించిన సీపీఐ జిల్లా బృందం
- ఎన్నాళ్లు పైపులకు లీకులు చేస్తారు..!
- పైపు లీకుల పేరుతో కాలయాపన తగదు
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

8లో

- విశాలాంధ్ర, బాపట్ల :

నాణ్యమైన వైద్య విద్యకు ప్రాధాన్యం

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు ఏర్పాటుచేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 6.06 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేసిన గుండె సంబంధిత పరీక్షా కేంద్రము (క్యాత్ ల్యాబ్)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి టూరిజం డెవెలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డా.నుకసాని బాలాజీ, జనసేన ప్రతినిధి రియాజ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్‌లో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిపై ఆరోగ్య శాఖామంత్రి మిగతా 2 లో ...

మహనీయుల ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాధ సుజాత, డీఆర్ఓ బి.చిన ఓబులేసులతో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు అవసరమైన రుణాలు పంపిణీ చేయడం తో పాటు అన్ని రంగాలలో వారి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులే ఇందుకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి -4, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్ర, పీఎంఈజీపీ విశ్వకర్మ పథకాలు ఈ దిశగా తెచ్చినవేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 8' మంది బీసీలకు క్యాబినెట్ లో స్థానం కల్పించిందని మంత్రి అన్నారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర ఆవిష్కరణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం, వికసిత భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వివరించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ బీసీ సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పాడు. ఈ దిశగా అవసరమైన ఆర్థిక సహాయం చేసేలా కార్పొరేషన్లను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. రుణాల పంపిణీకి పారదర్శకంగా గా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. బలహీన వర్గాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రుణాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన జీవనోపాధి పొందాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. కలెక్టరు మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అక్షరాస్యత 62 శాతంగా వుందని, మహిళలలో అక్షరాస్యత 53 శాతమేనని చెప్పారు. ఈ పరిస్థితిని మెరుగు పరచడంలో అందరు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విజన్ డాక్యుమెంట్ లో ఆయా అంశాలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తు చేసారు. ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరాన్ని పూలే ఆనాడే గుర్తించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అదేశగానే పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పాడు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నూకసానీ బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ని కాంక్షించిన పూలే, అంబేద్కర్ ల స్ఫూర్తి తో ఆయా వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలులో బీసీ భవనం నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. మేయర్ మాట్లాడుతూ ఏకంగా గాంధీజీతోనే 'మహాత్మా' అని పిలిపించుకున్న గొప్ప సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని విశ్వసించి, తన భార్యను చదివించి, ఇతర మహిళలకు పాఠాలు చెప్పేలా టీచర్ ను చేసిన అభ్యుదయవాది పూలే అని కొనియాడారు. బీసీ సంఘ నాయకులు చిరంజీవి, ఇతర లబ్ధిదారులు ఈ సందర్భంగా మాట్లాడారు. స్వయం ఉపాధి కోసం 671 మందికి రూ.16.77 కోట్ల విలువైన రుణాల మెగా చెక్కును ఈ కార్యక్రమంలో అందిదారు. లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలను కూడా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం రమేష్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్ర రావు పాల్గొన్నారు.

జీవనోపాధికి ఊతం :-

నేను బట్టల వ్యాపారం చేయడానికి అవసరమైన రుణం కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేశాను. ప్రభుత్వం నాకు రుణం మంజూరు చేసింది. ఈ విధమైన ఆర్థిక సహాయం నాకు లభించడం ఇదే నాకు మొదటి సారి, మెరుగైన జీవనోపాధి కోసం దీనిని వినియోగించుకుంటాను.

-శ్రీవాణి (లబ్ధిదారు), టంగుటూరు.

వ్యాపార అభివృద్ధికి దోహదం :-

నేను కిరాణ షాపు ఏర్పాటు చేసుకున్నాను. రుణం కోసం దరఖాస్తు చేయగా ప్రభుత్వం మంజూరు చేసింది. మొదటి సారి నాకు ఇలాంటి ఋణం లభించినందుకు సంతోషంగా వుంది. ఈ డబ్బులతో షాప్ ను విస్తరించుకుంటాను. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

కంచర్ల చెన్నకేశవ రావు (లబ్ధిదారుడు), ఎండ్లూరు.

ఈ కార్యక్రమానికి ముందుగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న పూలే విగ్రహానికి మంత్రులు సత్య కుమార్ యాదవ్, డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ శ్రీమతి గంగాధ సుజాత, డీఆర్ఓ బి చిన ఓబులేసు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, ఎస్సీ సంక్షేమ అధికారి లుక్యా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తొలుత విద్యుత్ భవన్ వద్ద వున్న పూలే విగ్రహానికి కూడా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు.

రాష్ట్రంలో కస్తూర్బా బాలికా విద్యాలయాలు

(మొదటిపేజీ తరువాయి)

రెండు బాలికల విద్యాలయాను నిర్మిస్తున్నామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు స్పష్టం చేశారు.ఆరు నెలల వ్యవధిలోనే విద్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థినిలకు అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ప్రకటించారు.రాష్ట్రంలో పాఠశాల విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేస్తామన్నారు.నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు..గత ప్రభుత్వ హయాంలో కస్తూర్బా విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు.అదే విధంగా వైసీపీ ప్రభుత్వం దాదాపు 12,000 మంది పైగా విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమై,డ్రాపవుట్స్‌గా మిగిలారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాథమిక హక్కు అయిన విద్యను అందరికీ అందించే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారన్నారు.అదే విధంగా దాతల సహకారంతో కస్తూర్బా విద్యాలయాల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు గొట్టిపాటి వెల్లడించారు.

- రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ :

రాయితీ వ్యవసాయ పనిముట్లతో అన్నదాతకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.బల్లికురవ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా వేదిక నిర్వహించిన మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ప్రజా వేదిక ద్వారా వచ్చిన విజ్ఞప్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను మంత్రి గొట్టిపాటి అందజేశారు.11 తైవాన్ స్ప్రేయర్స్,ఒక రోటావేటర్,ఒక పవర్ వీడర్,రెండు గొర్రులు,ఒక బ్యాటరీ స్ప్రేయర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం రైతుల కోసం ఆదరణ పథకం ద్వారా వ్యవసాయ పరికరాలు రాయితీపై అందించిందన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవి నాయక్,ఎంపీడీవో కుసుమకుమారి,మండల వ్యవసాయ అధికారి ఎస్వీపీ కుమారి,మండల సీనియర్ నాయకులు మల్నీడి గోవిందరావు,గొట్టిపాటి లక్ష్మయ్య,దూళిపాళ్ళ హనుమంతరావు,గుంటుపల్లి ఎంపీటీసీ దూళిపాళ్ళ శ్రావణి పున్నారావు,వేల్పుల దానయ్య, బెల్లంకొండ సుబ్బారావు,దరిశి రామస్వామి వివిధ శాఖల అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

సత్య కుమార్ యాదవ్, జిజిహెచ్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేద ప్రజలకు 25 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుచున్నదని, ప్రివెంటివ్ మెడిసన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ నియోజక వర్గాల్లో 100 బెడ్స్‌తో అన్ని మౌలిక సదుపాయాలతో మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. టీచింగ్ హాస్పిటల్స్ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. ప్రవేటు ఆసుపత్రుల్లో చేయలేని కొన్ని శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ప్రవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతున్నదని ప్రజల్లో భావన కలిగేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ప్రజలకు వైద్య సేవలందించడంలో వైద్యులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికినీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళితే మెరుగైన వైద్యం అందింది అనే భావన ప్రజల్లో ఏర్పడేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్స్ చాలా పేద కుటుంబాల నుండి వస్తుంటారని, వారికి మెరుగైన వైద్య సేవలందిస్తే, ఆయా కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేవారౌతారన్నారు. రిమ్స్‌లో సానిటేషన్, సెక్యూరిటీ సేవలు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి ఆసుపత్రి సుపరింటెండెంట్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపట్ల ప్రజల్లో భరోసా కల్పించి వారి మెరుగైన వైద్యం అందించాల్సిన భాధ్యత వైద్యులపై వుందని, అందుకనుగుణంగా వైద్యులు పనిచేయాలన్నారు. రిమ్స్ అభివృద్ధికి ఒంగోలు శాసన సభ్యులుగా తన వంతు కృషి చేస్తానన్నారు. మంచి వాతావరణంలో వైద్య సేవలు అందేలా పారిశుధ్య ఏర్పాట్లపై దృష్టి చారించాల్సిన అవసరం ఉందని ఆయన జిజిహెచ్ సుపరింటెండెంట్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ రిమ్స్ ఆవరణంలో వైద్య విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఆసుపత్రి సుపరింటెండెంట్ డా. జమున, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలు, జిజిహెచ్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ రాబందులు

(మొదటిపేజీ తరువాయి)

డ్రైవర్‌ను విచారించగా చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం జాండ్రపేట, దంతపేట, దేశాయిపేట నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని నరసరావుపేట తరలిస్తున్నట్లు చెప్పాడు. అదేవిధంగా చినగంజాం మండలం సంతరావూరు నుంచి అద్దంకి తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం ఇంకొల్లు ఎస్సై జి.సురేష్ పట్టుకున్నారు. గుట్టుచప్పుడు కాకుండా సరిహద్దులు దాటుతున్న వాహనాలకు లెక్కేలేదు.

– జిల్లాలో రేషన్ బియ్యం మాఫియా ముఠాలు రాటుదేలిపోయారు. జిల్లాలోని ఏరియాల వారీగా రేషన్ మాఫియా బ్యాచ్ విస్తరించింది. ప్రతి మండలంలో రేషన్ మాఫియా ఉందనటంలో అతిశయోక్తి లేదు. సరిహద్దులు వారీగా పంచుకుని రేషన్ బియ్యాన్ని ఏ చక్కా వాహనాల్లో తరలించుకుంటున్నారు. వ్యవస్థలోని లొసుగులను అడ్డుపెట్టుకొని కొందరిని మ్యానేజ్ చేసుకుంటూ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం యథేచ్ఛగా సాగిస్తున్నారు. పట్టణాలు గ్రామాల్లో టాటాఏస్ వాహనాలు, ఆటోలు వేసుకొని ఆయా వ్యక్తుల దగ్గర రూ.10 నుంచి 13 ధర చెల్లించి కొనుగోలు చేస్తుంటారు. అనంతరం ఆ బియ్యం బస్తాలను అన్నింటిని వారికి అనుకూలంగా ఉన్న ఓ ప్రాంతాలకు తరలించుకుని పగద్బందీగా నిల్వలు చేస్తుంటారు. ఓ లారీకు సరిపడా సరుకు కాగానే లారీలో లోడ్ చేసుకున్న సరుకు వరిగింజలు, దాణా, నూకలు అంటూ నకిలీ వే బిల్లులు సృష్టించుకుని సరిహద్దులు దాటిస్తున్నారు. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారంలో ఆరితేరిన కొందరు కంత్రీలు ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి అంటూ కింది స్థాయి ఉద్యోగులను బెదిరించే స్థాయికి ఎదిగారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తనిఖీలకు వెళుతున్న కొందరు కిందిస్థాయి సిబ్బందిపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం.

– జిల్లాలోని బాపట్ల, చీరాల, పర్చూరు, రేపల్లె, వేమూరు, అద్దంకి నియోజకవర్గాల్లో అధికార పార్టీ నేతల అండదండలంతో రేషన్ మాఫియా వారి సామ్రాజ్యాన్ని రోజురోజుకు విస్తరించుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఉండే అధికార పార్టీ నేతలకు రూ.10 నుంచి 15 లక్షల మేర ఆయా నియోజకవర్గాల్లో ఉన్న రేషన్ మాఫియా చెల్లించేలా ఒప్పందాలు చేసుకున్నారన్నది బహిరంగ రహస్యం. జిల్లాలో ప్రధానంగా రెండు నియోజకవర్గాల్లో పార్లమెంట్ నేత పర్సెస్ నియోజకవర్గ నేత అంటూ వర్గాలుగా రెండు ముఠాలు రేషన్ మాఫియా నడుపుతున్నారు. ఇరువురి తరుపున వ్యక్తులు రేషన్ అక్రమ వ్యాపారాలు నడుపుతున్నారని ఆయా నియోజకవర్గ ప్రజలు బహిరంగా చర్చించుకుంటున్నారు. అధికార పార్టీ నేతలు అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో బాపట్ల జిల్లాలో రేషన్ రాబందుల వ్యవహారం జోరుగా సాగుతుంది.కూటమి సర్కార్‌లో రేషన్ రాబందులకు కొదవలేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి.

ప్రతి ఓటుకు ఆధార్‌ని అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర-కొండపి : ప్రతి ఓటర్‌ని ఆధార్‌తో అనుసంధానం చేయాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ కుమార్ అధికారులకు తెలిపారు. రాష్ట్ర, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గము పరిధిలోని ఆరు మండలములకు సంబంధించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో మరియు అసిస్టెంట్ ఎలెక్టోరల్ అధికారులతో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎ.కుమార్ అధ్యక్షతన శుక్రవారం తహాశీల్దారు వారి కార్యాలయములో పొలిటికల్ పార్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భముగా ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఏ కుమార్ మాట్లాడుతూ ఓటర్లకు ఆధార్ అనుసంధానము, క్రొత్తగా నమోదు చేయవలసిన ఓటర్లను గుర్తించి వారితో ఫారం.6 అప్లై చేయించాలని తెలిపారు, అలాగే సదరు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా

మరణించిన వారిని గుర్తించి వారిని ఓటరు లిస్టు నుండి తొలగించుటకు మరియు ఓటరు లిస్టు నందు గల ఓటర్ల విషయంలో ఏదైనా తప్పులు ఉన్నచో మరియు ఒక చోట నుండి మరొక చోటుకు ఓటును బదిలీ చేసుకోవాల్సి వచ్చినచో వాటిని ఫారం.8 ద్వారా అప్లై చేయించు విషయంలో బిఎల్ ఓలకు సహకారం అందించాలని తెలియజేశారు. అలాగే 1200 ఓటర్లు కంటే ఎక్కువగా గల పోలింగ్ కేంద్రములు, మరియు 2 కి.మీ కంటే ఎక్కువ దూరం గల పోలింగ్ కేంద్రములను గుర్తించి తగు చర్యలు తీసుకోవలసి ఉన్నదని తెలియజేశారు. కొండపి, మర్రిపూడి, టంగుటూరు, జరుగుమల్లి మండలాలకు సంబంధించిన అసిస్టెంట్ ఎన్నికల అధికారులు మరియు తహాశీల్దార్లు ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ పి.సురేఖ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి తోపాటు ఆరు మండలాలకు సంబంధించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ఉలిచి గ్రామానికి చెందిన పి అక్షయఅనే పదహారేళ్ల బాలిక ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధ పడుతూ కరవది లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నది పరీక్షలకు రెండు నెలలు ముందు ఆరోగ్య సమస్యలతో హాస్పటల్ నందు చూపిస్తే ఊపిరితిత్తుల క్యాన్సర్ అని డాక్టర్లు తెలిపారు. ఎన్ ఎన్ ఆర్ హెచ్‌సి జి క్యాన్సర్ సెంటర్ నందు చికిత్స పొందుటకు సంప్రదించగా కొంచెం క్రిటికల్ పొజిషన్ తెలపడంతో ప్రస్తుతం ఆ అమ్మాయికి ఆక్సిజన్ కూడా అందక ఇబ్బంది పడుతుంది. వాళ్ళ నాన్న కూడా కిడ్నీ ప్రాబ్లంతో మంచాన ఉన్నాడు. వీరు సేవా సంకల్పం ట్రస్ట్ గురించి తెలుసుకొని ఆర్థిక సహాయం చేయాలనుకోరటంతో హాస్పిటల్ లో ఉన్న బాధితులకు వారికి 28,600 రూపాయలు ఆర్థిక సహాయం సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ తరపున అందజేశారు. అందజేసిన వారిలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సెనగల వెంకటరమణ, సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ మద్ది మల్లికార్జున రావు ఉన్నారు.

పొగాకు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

శ్రీపతి సతీష్

విశాలాంధ్ర-కొండపి : పొగాకు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కొండపి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీపతి సతీష్ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి.మురళికి శుక్రవారం వినతిపత్రం అందించారు. కొండెపి నియోజకవర్గంలోని టంగుటూరు మర్రిపూడి పొన్నలూరు కొండెపి మండలాల్లో పొగాకు రైతులకు కనీసం మద్దతు ధర దొరకక తీవ్ర నష్టాల్లో గురవుతున్నారని కొండెపి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినతి పత్రం కొండెపి ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో మురళి కొండెపి అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏ కుమార్ కు సమర్పించారు. పొగాకు బోర్డు వేలం అధికారులు ఆర్భాటంగా క్వింటాకు 28 వేల రూపాయలు మొదటి రెండు రోజుల్లో ఇచ్చి వారం తిరగకముందే 24 వేల రూపాయలకు పడిపోయిందని ఇది కేవలం దళారులకు లబ్ది చేకూర్చే కార్యక్రమం తప్ప వేరొకటి కాదు అని సతీష్ విన్నవించారు. పొగాకు కొనుగోలుదారులు వేరే రాష్ట్రంలో కొనుగోలు చేస్తున్నారని అందువలన ఇక్కడ రేట్లు తగ్గాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఈ వ్యవహారం మీద కలెక్టర్ జోక్యం చేసుకొని పొగాకు రైతులకు క్వింటాకు 28 వేల రూపాయలు వచ్చే విధంగా చొరవ చూపాలని పొగాకు రైతులను ఆదుకోవాలని సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆర్ లక్ష్మి,సిపిఎం జిల్లా నాయకులు కేజీ మస్తాన్,కొండెపి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు,కొండెపి కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జి.పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

మే 15 నుంచి ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పోతల ప్రభాకర్

విశాలాంధ్ర-పొమూరు రూరల్ : మే 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తిరుపతి నగరంలో జరిగే ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పోతల ప్రభాకర్ పిలుపునిచ్చారు. స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో ఆజాతీయ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. పోతల ప్రభాకర్ మాట్లాడుతూ దేశ నలుమూలల నుండి జాతీయ మహాసభలో యువత పాల్గొంటారని, 29 రాష్ట్రాల నుండి జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా హాజరవుతారని అన్నారు. మే 15వ తేదీ వేలాదిమంది యువతతో ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని, మే 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మాటను గాలికొదేశారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. యువజన హక్కుల సాధనకై ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, గౌతమ్, ముజాఫ్, ఇర్ఫాన్, నరసింహు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మహాత్మజ్యోతిరావు పూలే విగ్రహానికి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు,ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్‌రావు తదితర నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్యోతిబా పూలే సంఘ



సంస్కర్తగా పేద ప్రజల సమానత్వం కోసం విశేష కృషి చేసిన ఆయన జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా,భాజపా,జన సేన పార్టీల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- తహశీల్దార్ కార్యాలయంలో : చీరాల మండల తహశీల్దార్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి తహశీల్దార్ కె.గోపీకృష్ణ,ఇతర అధికారులు,గ్రామ రెవెన్యూ అధికారులు,సిబ్బంది తదితరులు ఘన నివాళులు అర్పించారు.సమానత్వం కోసం విశేష కృషి చేసిన జ్యోతిబా పూలే అందరికీ చిరస్మరణీయుడు అని తహశీల్దార్ అన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని నరవ రోడ్డులోని ముత్తుముల భాస్కర్ రెడ్డి కళ్యాణ మండపంలో పట్టణానికి చెందిన మాలపాటి సత్యనారాయణ రెడ్డి మరియు పద్మావతిల కుమారుడు సాయి చరణ్ రెడ్డి హిమజల వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాటమరాజు దేవస్థానం అధ్యక్షుడుకి సన్మానం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలోని కాశి నాయన ఆశ్రమంలో కాటమరాజు దేవస్థాన నూతన అధ్యక్షుడుగా నియమించబడిన గుమ్మా గంగరాజు యాదవ్ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల యాదవులు పాల్గొని ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలియజేశారు.నూతన అధ్యక్షుడు గుమ్మా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ శ్రీ వేణుతుల కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి యాదవ పెద్దలందరి సహకారం తీసుకొని అభివృద్ధి చేస్తానని,అందరూ సహకరించాలని కోరారు.ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ లెడ్ క్యాప్ చైర్మన్ శ్రీ గూడూరు ఎరిక్షన్ బాబు,నూకసాని బాలాజీ, బీద రవిచంద్రలను తదితర రాష్ట్ర పెద్దలందరినీ కలిసి త్వరలో కాటంరాజు ఆలయం వద్ద జరిగే సమావేశంలో ఆలయ అభివృద్ధికి చేయవలసిన కృషి గురించి వారి దృష్టికి తీసుకొద్దామని తెలియజేశారు. కాటమరాజు ఆలయ ముఖ్య బాధ్యులు పిఎల్ పి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి యాదవ్ సహకారంతో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మిగతా అన్ని పార్టీల మాజీ ప్రస్తుత నాయకుల సహకారం తీసుకుని కాటంరాజు దేవస్థానాన్ని రాష్ట్రం స్థాయిలో గొప్పగా తీర్చిదిద్దేందుకు నూతన అధ్యక్షుడికి అందరూ సహకరించాలన్నారు. సమావేశం అనంతరం గుమ్మా గంగరాజును పి ఎల్ పి యాదవును యాదవ సోదరులందరూ కూడా ఘనంగా సన్మానించారు.

బంగారు బాల్యంపై సమావేశం

విశాలాంధ్ర-పొమూరు : బంగారు బాల్యం పై ఎ.ఐ. చెన్నకేశవ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు బంగారు బాల్యంపై మండల స్థాయి అధికారులు స్వచ్ఛంద సంస్థలు మండల స్థాయి సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో బాల కార్మిక వ్యవస్థ పై, బాల్య వివాహాలు పై, బాలల అక్రమ రవాణా పై, విద్యార్థులు డ్రాప్ అవుట్స్‌లను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించడం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం, వెట్టి చాకిరి నిర్మూలన, 0 నుండి 6 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఆధార్ అప్డేట్ నిర్వహించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించి తీర్మానించడం జరిగింది. రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ శ్రీరామ అజయ్ కుమార్, హెల్త్ విజిట్ ఆఫీసర్ నిర్మల, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ల పద్మజ,ఏపీఎం విద్యాసాగర్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ హాజరైనారు.

మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం

వివాలాంధ్ర-ఒంగోలు : మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రి సావిత్రి బా పూలేలకు భారతరత్న ప్రకటించాలని అలాగే బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కుల గణన జరిపి ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు పెంచాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఒంగోలు కొత్త మార్కెట్ వద్ద ఉన్న జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ భారతదేశ సామాజిక విప్లవ చైతన్య మూర్తి జ్యోతిబా పూలే అని 200 ఏండ్ల క్రిందటే బ్రాహ్మణిజంపై తిరుగుబాటు చేసిన సామాజిక విప్లవకారులు అన్నారు. ఆనాటి మూడా చారాలపై మూఢనమ్మకాలపై అంటరానితనంపై విద్య అనే ఆయుధం ద్వారా దండెత్తిన దీచాలి పూలే అన్నారు. తాను మాత్రమే కాక తన భార్య సావిత్రి పూలేని కూడా చదివించి టీచర్ని చేసి అంటరాని కులాలకు ఆ రోజుల్లోనే తన ఇంట్లోనే మంచినీళ్ల కోసం బావిని తవ్వించి ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత పూలే దన్నారు. ఆ రోజుల్లో చిన్న వయసులోనే భర్తలు చనిపోయిన విధవరాళ్లను చేరదీసి చదువు నేర్పించారన్నారు.

విశాలాంధ్ర-వెలిగండ్ల : భారత సమాజానికి మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని తహసీల్దార్ సువర్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల తహసీల్దార్ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు. సమసమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తిదాత. అంటరాని తనాన్ని రూపుమాపడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన సామాజిక సంఘ సంస్కర్త. మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటేనని బలంగా నమ్మిన మహనీయుడు. మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తిదాత - మన భరత మాత ముద్దుబిడ్డ మహాత్మా జ్యోతిరావు పూలే" గారి 198 వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పించుకుంను అని ఆమె అన్నారు. డిప్యూటీసీ తహసీల్దార్ శ్రీనివాస్ రావు టిడిపి నాయకులు కొండు భాస్కర్ రెడ్డి, ఎమార్పీఎస్ నాయకులు జెపి రాజు మాదిగ, శేఖర్ అద్దంకి నారాయణ, ఒంగోలు శ్రీనివాస్, ఆర్ఐ రాజ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, గౌతమి వీఆర్వోలు శివ ప్రసాద్, రసూల్ రవిశంకర్ తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : అణగారిన ప్రజల్లో చైతన్యం నింపి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి కొనియాడారు. పూలే 198వ జయంతి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో పూల మాలలతో ఎంపీపీ దంపతులు అంజమ్మ కృష్ణారెడ్డి పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరెండెంట్ దక్షిణామూర్తి, పార్టీ నాయకులు పోలినేని కోటేశ్వరరావు, ఎంపీటీసీ పొద పవన్, సర్పంచ్ ఘట్టమనేని అశోక్, నాయకులు గుండు వెంకట్రావు, ఇమ్మిశెట్టి బాలక్రిష్ణ, పాదర్తి శివ, అత్తంటి యేసు, వెంకట్రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల కేంద్రమైన పామూరు పట్టణంలో శుక్రవారం వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు వేర్వేరుగా నిర్వహించారు. స్థానిక ఆర్.టి.సి బస్ స్టాండ్ వద్ద గల మానవతావాది సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి మండల టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు డోల శేషాద్రి ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రతిభావంతుల టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ రావు, ఒంగోలు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, షేక్ చిన హాజీ గౌస్ , గుత్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కొండపి : స్థానిక జెండా చెట్టు సెంటర్లో మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి కొండపి వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరికట్ల కోటి లింగయ్య, బచ్చల కోటేశ్వరరావు, బొక్కిసం సుబ్బారావు, మండవ మాలకొండయ్య, వల్లం రెడ్డి రమణారెడ్డి, దివి శ్రీనివాసరావు, రావులపల్లి కోటరాజు, పరుచూరి సుబ్బారావు, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ రేషన్ షాప్ డీలర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కనిగిరి : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి శుక్రవారం సీపీఐ మండల కార్యదర్శి జిపి రామారావు ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిపి రామారావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి విద్య, సమానత్వం, సమానన్యాయం సాధించాలనే లక్ష్యంతో తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. జ్ఞానం లేని సమాజం చీకటి గదిలో ఉన్నట్లే అనే ఆయన మాటలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. విద్యను అందరికి అందుబాటులోకి తేవాలన్న ఆశయంతో తొలిసారిగా బాలికల పాఠశాలను స్థాపించారన్నారు. దళిత, బహుజన వర్గాల హక్కుల కొరకు సమాజంలో సమానత్వం పొందే విధంగా సత్యశోధక్ సమాజిని నిర్మించారన్నారు. మనమందరం జ్యోతిరావు ఆశయాలను స్మరించుకుంటూ, సమాజంలో అన్ని వర్గాల వ్యక్తులు సమాన హక్కులతో జీవించగల సమాజాన్ని నిర్మించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళ్ళన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిపిఎస్ రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య, డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటీయూసీ నాయకులు ఖాసింపీరా, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్ట సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బిసి ఐక్యవేదిక నాయకులు పల్లా మాలకొండ రావు, పూలే సేవ సమితి నాయకులు దేవపూర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా జరిగాయి. ముందుగా మద్దినేని హరిబాబు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు వారి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అడక స్వాములు తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు శంకర్ బాపట్ల పార్లమెంట్ టి ఎన్ టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మాధవి లత, మండల టిఎన్టియుసి అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, బాపట్ల పార్లమెంట్ టిఎన్టియుసి ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటసుబ్బయ్య సాదినేని శ్రీరామమూర్తి, చిట్టెం శెట్టి శ్రీనివాసరావు, యువత కార్యదర్శిమార్పిడి జనార్ధన్, ఆంజనేయులు, వేమా కన్నయ్య నల్లూరి గోపి, నువ్వుల మీరయ్య చెరుకూరి సుబ్బారావు చెరుకూరి బోస్ మద్దిరాల సుబ్బారావు రావులపల్లి సురేష్ నల్లగట్ల సుబ్బారావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కురిచేడు : అణగారిన వర్గాల ఆశా జ్యోతి, సామాజిక విముక్తి ప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కురిచేడు మండల అధ్యక్షులు యన్నాబత్తుల వెంకటసుబ్బయ్య తెలిపారు మహాత్మా జ్యోతిరావ్ పూలే 199 వ జయంతి సందర్భంగా కురిచేడు జడ్పీటీసీ కార్యాలయం ఆవరనలో ఘణంగా నిర్వహించారు ముందుగా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడన్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు. అటువంటి ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, మహాత్మ జ్యోతిరావు పూలేను యువత స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, మాజీ జడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి నాగిరెడ్డి,ఊట్ల వెంకటేశ్వర్లు, నాయకులు అంకె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గిద్దలూరు : అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. పూలే గారి జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సమాజంలో ఒక వ్యక్తి అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమని, అటువంటి విద్యను వెనుకబడిన వర్గాలకు అందజేసి వారి అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని వారి ఆశయాలే లక్ష్యంగా నేడు ఎన్డీయే ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా పాలన సాగిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక విప్లవ యోధుడు, గొప్ప సంఘసంస్కర్తని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మరియు సత్యశోధక సమాజ్ వ్యవస్థాపకుడు పూలే అని కొనియాడారు. సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, మండల కో-ఆప్షన్ నాయబ్ రసూల్, అంబటి కొండారెడ్డి,షేక్ సలీం, తాతపూడి రాము, దండు నారాయణ రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, గజ్జల శేషి రెడ్డి,షేక్ రసూల్ పాల్గొన్నారు.

సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు పూలే

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - బల్లికురవ : సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహానీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. శుక్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా బల్లికురవలో కూటమి నేతలతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి,స్త్రీ విద్యకు పూలే విశేషంగా కృషి చేశారన్నారు.తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని,స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు.సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని, మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని అన్నారు.ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పునికిపుచ్చుకున్నారని ఆయన బాటలో పయనిస్తూ పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం పి4 విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కనీసం 20శాతం (30లక్షల) కుటుంబాలను పేదరికం నుండి గట్టెక్కించాలనే లక్ష్య సాధన దిశగా ముందుకు ప్రణాళికలు రూపొందించారని సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ధనవంతులు,దాతృత్వం కలిగిన వారి సాయంతో పేదలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి ఉపకరించేలా ప్రోత్సహిస్తున్నారు. పేదరిక నిర్మూలనకు ఇది ఓ చక్కటి ఆదర్శవంతమైన కార్యక్రమమని మంత్రి గొట్టిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అద్దంకి : సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు స్వర్గీయ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు,విశ్రాంత ఆర్జెడి దేవ పాలన,జ్యోతి చంద్రమౌళి,చెన్నుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - యద్దనపూడి : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తహసీల్దార్ కే.రవికుమార్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్త్రీల అభ్యున్నతికి,స్త్రీ విద్యకు పూలే విశేషంగా కృషి చేశారన్నారు.తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమసమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని, స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విష్ణుప్రసాద్, మస్తాన్ రావు, వీఆర్వో సత్యనారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రేపల్లె : జ్యోతిరావు పూలే చూపిన బాటలో యువత నడవాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు వాక శివరాం ప్రసాద్ అన్నారు.బిజెపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి పట్టణ బిజెపి కార్యాలయంలో జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు బేతపూడి వెంకటేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మొద్దు సురేష్,బిజెపి సీనియర్ నాయకులు పిన్ని సాంబశివరావు,పిన్నపాల సత్య సాయిబాబు, అన్నం సాయి వరప్రసాద్,చారుగుండ్ల కిషోర్ బాబు,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రేపల్లె : మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక ఉద్యమకారుడని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి అన్నారు.రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.రామలక్ష్మి మాట్లాడుతూ పూలే గొప్ప సంఘసంస్కర్త అని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై కృషి చేశారని కొనియాడారు.పూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా డిఐఓఎస్ దుర్గారావు,సీనియర్ అసిస్టెంట్ బి.విజయేంద్రరావు,ఉద్యోగులు ప్రణయ్,ప్రకాష్, ప్రసాద్, మహేష్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బాపట్ల : స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథరెడ్డి కొనియాడారు .మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ అంటరానితనం,కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని,స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు.అలాగుననే సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని,మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.కృష్ణా రెడ్డి,మేనేజర్ పి.లక్ష్మయ్య,పురపాలక సంఘ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

చీమకుర్తి హరి హర క్షేత్రంలో అట్టహాసంగా ప్రారంభమైన వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చీమకుర్తి : శ్రీ హరి హర క్షేత్రంలో ప్రతిష్టించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని 19 వార్షికోత్సవంలో అడుగు పెట్టిన సందర్భంగా ఆగమ విశారద కృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు తొలిరోజు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు నిర్వహణలో గోపూజ బ్రాహ్మణ అనుజ్ఞ జ్యోతి ప్రజ్వలన మహాగణపతి పూజ క్షేత్రపు దిష్టిత దేవతామూర్తులు యందు పంచే విశాంతి స్నాపన అనంతరం దత్తదేవతా మూల మంత్ర హవన పూర్వక ప్రాయశ్చిత్త హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు శిద్ధా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఉచిత బస్ అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలు

విజయవంతం కావాలి

ఆకాంక్షించిన మంత్రి సత్యకుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులో జరగనున్న రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే మహాసభలు విజయవంతం కావాలని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆకాంక్షించారు. శుక్రవారం ఒంగోలు వచ్చినమంత్రిని ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలు జరిగే యూనియన్ రాష్ట్ర మహాసభలకు పాల్గొని సందేశం ఇవ్వాలని ఆహ్వానించారు. దీంతో పాటు రాష్ట్రంలో జర్నలిస్టులకు వైద్య సేవలు సక్రమంగా అందటం లేదని హెల్త్ కార్డు విషయంలో కార్పొరేట్ వైద్యశాలతో మాట్లాడాలని సూచించారు. కొత్త గా వస్తున్న జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు రైల్వేలో 50శాతం రాయితీతో కూడిన పాసులు ఉండేవని, వాటిని మళ్లీ పునరుద్ధించే విధంగా కేంద్ర రైల్వే మంత్రి తో మాట్లాడి సహకరించాలని కోరారు. అనంతరం సత్యకుమార్ మాట్లాడుతూ ఏపీయూ డబ్ల్యూజే సమావేశాలు రాష్ట్రంలో ఎక్కడ జరిగిన పాల్గొంటున్నానని అన్నారు. అదేవిధంగా ఒంగోలు జరిగే రాష్ట్ర మహాసభల్లో కూడా పాల్గొంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు కొత్తవి మంజూరు చేయడంతో పాటు ఉన్న కార్డుల ద్వారా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ అంటే తమకు ప్రత్యేకమైన గౌరవం ఉందని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో తన వంతు సహాయ సహకారాలు కచ్చితంగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఒంగోలు జరిగే ఈ మహాసభలు విజయవంతం కావాలని కాంక్షించారు. అనంతరం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ కూడా మహాసభలు విజయవంతం లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తా న్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి దాసరి కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆలుగులు సురేష్ ,కౌన్సిల్ సభ్యులు బేతాళ శ్రీనివాసరావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకట్రావు, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షులు యూనియన్ ఉపాధ్యక్షులు భాష, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మురళి, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని పలువురిని శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. వల్లాపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాసీంవలి ఇటీవలే గుండె సమస్యతో మరణించగా వారి నివాసానికి వెళ్లి ఖాసీంవలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ప్రమర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గొట్టిపాటి అంజయ్య భార్య అన్నపూర్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఆర్టీసీ బస్సులను కండిషన్లో ఉంచాలి

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి ఆర్టీసీ డిపో గ్యారేజీని శుక్రవారం ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇంజనీరింగ్ టీ. చంగల్ రెడ్డి సందర్శించారు. గ్యారేజీలో పనిచేస్తున్న మెకానికులకు పలు సూచనలు చేశారు. బస్సులకు మెకానిక్ పరంగా లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు కండిషన్లో ఉండేలా మెకానిక్లు పనిచేయాలన్నారు. టైర్లను వారానికి రెండుసార్లు చెక్ చేసుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల మైలేజీ పెరగడంతో పాటు ఆర్టీసీకి ఖర్చు తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, అద్దంకి ఆర్టీసీ డిఎం బి. రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా కమిటీ సంస్థాగత కార్యదర్శిగా 'కోటా'

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరుకు చెందిన వైసీపీ నాయకులు, పూర్వ రోటరీ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త కోటా శ్రీనివాసరావును వైసీపీ బాపట్ల జిల్లా కమిటీలో సంస్థాగత కార్యదర్శి(సెక్రెటరీ ఆర్గనైజేషనల్)గా రాష్ట్ర కమిటీ నుండి నియమాపక ఉత్తర్వులు అందాయని కోటా శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా కమిటీలో స్థానం కల్పించినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదనరెడ్డికి కోటా ధన్యవాదములు తెలిపారు. కోటాను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

బిటి పత్తి విత్తన దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకిలో బీటీ పత్తి విత్తనాల దుకాణాలను శుక్రవారం వ్యవసాయ శాఖ కమిషనరేట్ తనిఖీ అధికారులు ఏడిఏ బాల భాస్కర్, వ్యవసాయ అధికారి మోహన్‌లు తనిఖీలు నిర్వహించారు. రైతులకు అమ్మకాల సమయంలో రసీదులు ఇవ్వాలని, రికార్డులు ఎప్పటికప్పుడు రాయాలని, స్టాకు వివరాలు ధరల వివరాలు అందుబాటులో ఉంచాలని డీలర్లను హెచ్చరించారు. అద్దంకి ఏవో వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలు రావాలన్నదే సీఎం కల

ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలు రావాలనే సీఎం కలలు సాకారం అవుతున్నాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ, కార్పొరేషన్ల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం జరిగింది. ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పలువురు పుష్ప మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీ, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, బుడా చైర్మన్‌లు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. వేడుకలలో భాగంగా రూ. 10.25 కోట్లు విలువ చేసే 412 యూనిట్లను ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పాలన సాగిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివక్షత, అంటరానితనంపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ప్రజల సంక్షేమం కొరకు చేపట్టిన ఉద్యమాలతో ప్రజలే పూణే రాజు పాలనలో జ్యోతిరావు పూలేకి మహాత్మా అనే గొప్ప బిరుదుతో సత్కరించారన్నారు. విజయవాడ నుంచి గూడూరు వరకు రూ. రెండు వేల కోట్లతో నాలుగో వరుస రైల్వే లైన్ మంజూరు అయ్యిందన్నారు. రేపల్లె-తెనాలి మధ్య రెండవ రైల్వే లైన్ మంజూరు అయ్యిందన్నారు. గుంటూరు నుంచి నిజాంపట్నం వరకు రూ. 1200 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మంజూరు అయ్యిందన్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి రూ. 97.52 కోట్లు నిధులు వచ్చాయన్నారు. రూ. 29 కోట్లతో బ్రిడ్జిలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

- దేశంలో సాంఘిక సంస్కరణలు తెచ్చిన మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. సమాజం అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నాయకులు పూలే చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిని శివలీల, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, బిసి నాయకులు శంకరరావు, జయప్రకాష్ నారాయణ, వీరరాఘవయ్య, జి. శ్రీనివాసరావు, కె. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : వేసవికాలంని దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులకు, ఏజెంట్లకు దాహార్తి తీర్చటంలో ఆదర్శ వేదిక సేవలు అభినందనీయమని రేపల్లె ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి. ఉమామహేశ్వరావు అన్నారు. శుక్రవారం రేపల్లె బ్రాంచ్ ఆఫీసులో దస్త్రం పెట్టుకున్న సందర్భంగా కార్యాలయం వద్ద పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో జి. సాంబశివరావు సౌజన్యంతో ఏజంట్లకు, సిబ్బందికి, ప్రజలకు మజ్జిగ పంపిణీ జరిగినది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరావు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయుటలో జీవిత భీమా రంగం పాత్ర గుర్తించదగినదిగా ఉందని, రాగల రోజులలో రేపల్లె బ్రాంచ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి కిషోర్‌బాబు, అధ్యక్షులు మోహనరావు, సభ్యులు కొడాలి ఆనందరావు, సాయికృష్ణమాచార్యులు, కన్నా నటరాజ్, ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు బసవరాజు, గరికపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యశాల తనిఖీ

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక పశువైద్యశాలను మరియు చౌటపాలెం పశు వైద్యశాలను శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె బేబీ రాణి రికార్డులు తనిఖీ చేసి పరిశీలించారు. ఆమె పాడి రైతులతో మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులను వేడి నుంచి కాపాడటానికి తగినంత నీరు అందించడం, నీడ గల ప్రదేశాల్లో ఉంచడం, పచ్చి మేత వేయటం మధ్యాహ్నం వేడిని నివారించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులకు వడదెబ్బ తగలకుండా తగ సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం వెంకుపాలెంలో నూతనంగా నిర్మించబోతున్న పశువుల నీటి తొట్టెలను పరిశీలించి, చౌటపాలెంలో పశువుల మేతకు సంబంధించిన విత్తనాలను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిలు పి. కోటేశ్వరరావు, శివరామకృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ పి. మాల్యాద్రి పశువైద్య సహాయకురాలు షేక్. ముబీనా పాల్గొన్నారు.

పిల్లలకు పోషకాహారాలు కల్పించాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని పాత సింగర్ బొట్లపాలెం గ్రామంలో శుక్రవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ పోషణ పక్వాడ మరియు న్యూట్రి గార్డెన్ కార్యక్రమాలు పోషకార లోపాన్ని తగ్గించడానికి ప్రజలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం పోషకాహారానికి సంబంధించిన పండ్లు, కూరగాయలు ఔషధ మొక్కలను సాగు చేయటం, పోషణ పక్వాడ మరియు న్యూట్రి గార్డెన్ కార్యక్రమాల ద్వారా అంగన్వాడి కేంద్రాలలో పోషకాహార పక్షం నిర్వహించడం పోషకాహార తోటలను ఏర్పాటు చేయటం తదితర అంశాలను పిల్లల తల్లులకు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే కదిరి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయతీలోని మిట్టపాలెం ఎస్సీ కాలనీకి చెందిన డికాల శాంతి కుటుంబానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అందజేసిన 40000 రూపాయలు, కోవిలంపాడు గ్రామానికి చెందిన గోను చంద్రశేఖర్ రెడ్డి అందజేసిన 20000 రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మేరకు గృహ నిర్మాణానికి శుక్రవారం నగదు మొత్తాన్ని 60000 రూపాయలు శాంతి కుటుంబానికి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి. వీరన్న గౌడ్, ఉప సర్పంచ్ టి. బాబురావు, పట్నం తిరుపతయ్య, కళాశాల ఇంజినీర్ శ్రీనివాసులు, డి. మాలకొండయ్య, షేక్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయండి

- ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - చీరాల టౌన్ : భవన నిర్మాణ సంక్షేమ సంఘం బోర్డును ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం తక్షణమే పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.శు క్రవారం చీరాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ఏఐటీయూసీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.ఇప్పటికే ఏఐటీయూసీ పోరాటాలతో ఎన్నో విజయాలు సాధించామని ఇప్పటికీ ప్రజల పక్షాన పోరాడుతూ కార్మికులకు అండగా ఏఐటీయూసీ నిలబడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష హోదాలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ నేటి ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు.భవన నిర్మాణ కార్మికుల 48000 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ అప్లికేషన్లను క్లెయిమ్ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు దేవతోటి నాగేశ్వరరావు, కార్యదర్శి బాసి పైదయ్య, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి చిరమల ప్రకాష్,మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకురాలు జొన్నాదుల భారతి,సివిల్ సప్లయర్స్ యూనియన్ నాయకులు రమణయ్య,శాంతి,రుతమ్మ, వీరమ్మ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నాగరాజు పాల్గొన్నారు.

క్షణికావేశంలో ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - బాపట్ల : నీ భార్యతో వెళ్లటానికి వీలు లేదు అంటూ వాగ్వాదానికి దిగిన ప్రియురాలు ప్రియుడిపై పెట్రోల్ పోసి తాను పోసుకుని నిప్పు పెట్టుకున్న సంఘటన బాపట్ల పట్టణంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విశ్రాంత రైల్వే ఉద్యోగి తులాబందుల లక్ష్మీనారాయణ బాపట్ల రైల్వేస్టేషన్ ఎదురు ఐఆర్సీటీసీ సెంటర్ నిర్వహిస్తున్నారు. పట్టణానికి చెందిన నల్లమోతు మాధవితో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా లక్ష్మీనారాయణ భార్య అరుణాదేవి కళ్ళకు ఆపరేషన్ చేయించే నిమిత్తం శుక్రవారం రాత్రికి బాపట్ల నుంచి లక్ష్మీనారాయణ భార్యతో కలిసి హైదరాబాద్ వెళ్ళాల్సి ఉంది. మీ భార్యను మీ కుటుంబ సభ్యులతో కలిసి పంపించండి అంటూ ప్రియురాలు మాధవి లక్ష్మీనారాయణను హెచ్చరించింది. దీనికి ఆయన అంగీకరించక పోవడంతో శుక్రవారం ఉదయం తన వెంట తెచ్చుకున్న పెట్రోలు బాటిల్‌లోని పెట్రోలు ముందు తనపై పోసుకొని తర్వాత లక్ష్మీనారాయణపై పోసి నిప్పటించింది. దీంతో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఐఆర్ సీటీసీ బుకింగ్ కౌంటర్ నుంచి పొగలు రావడంతో స్థానికులు అప్రమత్తమై మంటలు నిలువుదల చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే మాధవి 80 శాతం, లక్ష్మీనారాయణ 60 శాతం కాలిపోయారు. వెంటనే స్థానికులు అప్రమత్తమై ఇరువురిని చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బాపట్ల సీనియర్ సివిల్ జి పరామర్శించి స్టేట్మెంట్ రికార్డు చేశారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఇరువురిని గుంటూరు తరలించారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : గర్భిణీలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అలాగే పలు జాగ్రత్తలు సూచనలను బాలింతలకు సిడిపిఓ కమల కుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని బోడే నాయక్ తండలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ మరియు సామూహిక శ్రీమంతాల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ కమలకుమారి, హాజరై గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజమ్మ, స్కూల్ టీచర్ రమమ్మ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు ఉత్సాహంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త అలివేలు మంగమ్మ, హెల్పర్ మల్లమ్మ బాయి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుట్ల గూడెంలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ యం. యాగ్నిక్ ఆధ్వర్యంలో నల్లమల అడవి ప్రాంతంలోని చిన్నారుట్ల గూడెం నందు శుక్రవారం వైద్య శిబిరము నిర్వహించారు. చిన్న చిన్న వ్యాధులతో బాధపడుతున్న వారికీ, వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయటము జరిగినది. ఈ సందర్భముగా చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్ మాట్లాడుతూ పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. గ్రామ ప్రజలకు ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, లేని పక్షంలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉన్నది కావున ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రక్తహీనత కలిగిన వారికి, రక్త పరీక్షలు నిర్వహించి ఐరన్ సిరప్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతల సి. హెచ్.ఓ, పి.మంత్రు నాయక్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య రక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-కొండపి : మోడీ దుష్ట పాలనలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపిఐ కొండపి నియోజకవర్గ కార్యదర్శి కె వీరారెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ లౌకికవాదం సామాజిక న్యాయం, సమానత్వం, సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా మోడీ పాలన ఉందని అన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా కార్పొరేట్ కంపెనీల దగ్గర సంపద పోగుపడుతుందని దాని ఫలితంగా ద్రవయోల్బణం, నిరుద్యోగం పెరిగిపోతున్నాయని అన్నారు. సామాన్యుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న శుంకాల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది. కేంద్రాన్ని నిలదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తుంది. ఈ కార్యక్రమంలో కొండపి మండల కార్యదర్శి లక్ష్మి, కే బ్రహ్మయ్య, డి బ్రహ్మయ్య, కే రోశయ్య, ఎం రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష వాయిదా

విశాలాంధ్ర - కనిగిరి: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన నిర్వహించవలసిన ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షను వాయిదా వేసినట్లు కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి తులసి తెలియజేశారు. 2025-2026 విద్యా సంవత్సరం ఏపీ మోడల్ స్కూల్లో ఆరో తరగతిలో చేరదలచిన విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ప్రవేశ పరీక్షను ఈనెల 20న నిర్వహించాల్సి ఉంది. అయితే ఆరోజు ఈస్టర్ పండుగ కావడంతో ప్రవేశ పరీక్షను ఈనెల 21కి వాయిదా వేసినట్లు కనిగిరి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తెలియజేశారు. ప్రవేశ పరీక్ష మార్పు తేదీని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 21న సోమవారం ఉ.10 గంటలకు కనిగిరి మోడల్ స్కూల్ లో ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 16న బుధవారం ఉ.9 గంటలకు కనిగిరి ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్షపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రక్తహీనత లేని సమాజమే ధ్యేయం

విశాలాంధ్ర - యద్దనపూడి : గర్భిణీ స్త్రీలలో, పిల్లలలో రక్తహీనత లేని సమాజ స్థాపనకు తోడ్పాటుకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేస్తుందని సూపర్వైజర్ సిహెచ్ సుజాత అన్నారు. మండలంలోని జాగర్లమూడి గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్నీ నిర్వహించారు. గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.సాంబయ్య పాల్గొని తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పుట్టిన పిల్లలకు తల్లిదండ్రులు పరస్పర సహకారంతో పిల్లలు పట్ల స్పర్శ అనుభూతులను,పెంపొందించాలన్నారు.గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే.సుజాతమ్మ, టీ.సునీత,ఎం.నాగరాజు,త్రివేణి, జి.సునీత, కుమారి.ఏఎన్ఎం అరుణ కుమారి పాల్గొన్నారు.

జాబ్ డ్రైవ్‌లో 26 మంది అభ్యర్థులు ఎంపిక

విశాలాంధ్ర - అద్దంకి : ఒంగోలు దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ డ్రైవ్‌లో అద్దంకి కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 26 మంది విద్యార్థులు పలు కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.మోహనరావు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు, జెకెసి కోఆర్డినేటర్ షర్మిల రాణి,ప్లేస్మెంట్ ఆఫీసర్ శికామణిలు అభినందించారు.

విద్యుత్ అధికారులు ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : అనధికారికంగా విద్యుత్ వాడుతున్న విద్యుత్ వినియోగదారులపై శుక్రవారం ఈపీఈ ఒంగోలు హాయ్ బావకి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోనీ పలుచోట్ల శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు మండలంలోని పలు గ్రామాలలో సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది అది విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో అనధికారికంగా వాడుతున్న మాల్ ప్రాక్టీస్ కేసులు, మరియు అధిక లోడు వినియోగిస్తున్న వినియోగదారులు మీద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 65 కేసులు లకు గాను ఒక లక్ష 48వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం పి.వి. నాగేశ్వరరావు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిపి ఈ ఒంగోలు హైమావతి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం ఎస్. సియా నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం గిద్దలూరు పాలెం వివిధ మండలాల ఏఈలు పాల్గొన్నారు.

గడ్డి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-పీసీపల్లి : సబ్సిడీపై ప్రభుత్వం అందించే గడ్డి విత్తనాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జెడి కె బేబీ రాణి అన్నారు. సబ్సిడీపై ప్రభుత్వం అందించే గడ్డి జొన్న విత్తనాలను శుక్రవారం పెద అలవలపాడు పశు వైద్యశాలలో పశు పోషకులకు పంపిణీ చేశారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మండలానికి 1500 కేజీల పశుగ్రాసం విత్తనాలు వచ్చినట్లు పీసీపల్లి పశు వైద్యులు ఆవుల రెడ్డి తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జేడీ వెంట ఏడి శ్రీనివాసరెడ్డి పశు వైద్యులు బాలకృష్ణ భరత్ తదితరులు ఉన్నారు.

బగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జిలు

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏ.హరిహరనాథ శర్మ,జస్టిస్ వై.లక్ష్మణరావులు శుక్రవారం సందర్శించారు. అమ్మవారిని వారి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారికి వేద ఆశీర్వచనం జరిపించి అమ్మవారి జ్ఞాపికతో సత్కరించామని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం శుక్రవారం బాపట్ల జిల్లాలోని వాడరేవుకు విచ్చేశారు. వాడరేవులోని ఐటీసీ గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు. జిల్లాలోని పరిస్థితులు పర్యాటక రంగంపై చర్చించుకున్నట్లు తెలిసింది.

గవర్నర్‌ని కలిసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం శుక్రవారం బాపట్ల జిల్లాలోని వాడరేవుకు వచ్చారు. వాడరేవులోని ఐటీసీ గెస్ట్ హౌస్ వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం జిల్లాలోని పరిస్థితులు శాంతిభద్రతల అంశాలు, తదితర విషయాల గురించి కూలంకషంగా చర్చించుకున్నారు.

వంతెన నిర్మాణానికి ఎంపీ శంకుస్థాపన

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : గ్రామాల అభివృద్ధికి అలాగే గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు,లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని అలకాపురం గ్రామ పంచాయతీలోని ఎస్టీ కాలనీ నందు తుంగభద్ర కాల్వ మీద పీఎంజీఎస్వై పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి బాపట్ల ఎంపీ తీసుకువచ్చిన రూ.9 కోట్ల 13 లక్షల రూపాయల నిధుల అంచనా వ్యయంతో నిర్మించునున్న వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో శుక్రవారం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో ఎంపీ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ ఎండి అఫ్జల్, అల్లాపురం గ్రామ సర్పంచ్ గంగరాజు, టీడీపీ నాయకులు వెంకటపతి రాజు, సాంబరాజు, అధికారులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టం రద్దు చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బాపట్ల అంజుమన్ ఏ ఇస్లామియా ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలోని పలు మసీదుల నుంచి వేలాది మంది ముస్లిం సోదరులు,మతపెద్దలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,లౌకికవాదులు పాల్గొన్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంజుమన్ ఇస్లామియా మసీదు నుండి బయలుదేరిన ర్యాలీ చీల్ రోడ్డు పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు వేలాది మందితో భారీ ర్యాలీ చేరింది. అంతకుముందు అంబేద్కర్ సెంటర్లో ముస్లిం సోదరులు మానవహారం నిర్వహించారు. జుమ్మా నమాజ్ అనంతరం జాతీయ జెండాలు,ప్లకార్డులు,ఫ్లెక్సీలతో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. బీజేపి ప్రభుత్వం కుట్రపూరిగా ముస్లింల హక్కులను కాలరాసేందుకు అనేక నల్ల చట్టాలు చేస్తుంది. ముస్లింల జీవన విధానం హరించే వేసే విధంగా ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తుంది. హిందువుల ఓట్లను కొల్లగొట్టడానికి మతతత్వ ఎజెండాతో ముందుకు పోతుంది. దేశంలో అనేక సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోకుండా ముస్లింలపై కక్ష కట్టి నిరంకుశ పాలన కోన సాగిస్తుంది. అనంతరం అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రహీం జానీ కార్యదర్శి అబ్దుల్ కరీం కమిటీ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్థానిక తహసిల్దార్ షేక్ సలీమాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ మాట్లాడుతూ వక్ఫ్ అంటే ముస్లింల సోదరులు తమకు ఉన్న సంపదలో అల్లా పేరిట దానం చేసే ఆస్తి అన్నారు. కంద్ర ప్రభుత్వం దురాగతాలపై సమిష్టిగా పోరాడి వాటిని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టానికి తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. సమాజ్వాది పార్టీ జిల్లా ఇన్చార్జి గొర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఖలీలుల్లా ఖాన్,జబీబుల్లా సిపిఎం పట్టణ నేత కే.శరత్,సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ,బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి రాజారావు,వైసీపీ బాపట్ల జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు చల్లా రామయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్‌తో పాటు ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్ పాల్గొన్నారు.

అడుగంటేంత వరకు చలనం లేదా..?

- జిల్లా కేంద్రంలో తాగునీరు సరఫరా చేయకపోవటం సిగ్గుచేటు
- తాగునీటి చెరువు పరిశీలించిన సీపీఐ జిల్లా బృందం
- ఎన్నాళ్ళు పైపులకు లీకులు చేస్తారు..!
- పైపు లీకుల పేరుతో కాలయాపన తగదు
- సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : తాగునీటి చెరువులో నీరు అడుగంటేంత వరకు అధికారులకు ప్రజాప్రతినిధులకు చలనం లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మండిపడ్డారు. బాపట్ల జిల్లా కేంద్రంలో ఉన్న చెరువులో నీరు అడుగంటాయని రంగుమారిన నీళ్లు కొన్నాళ్లు సరఫరా చేసి నేడు నీరే లేకుండా చేయటం సిగ్గుపడాల్సిన విషయమని తెలిపారు. బాపట్ల పట్టణంలోనిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును, మంచినీటి ఫిల్టరేషన్ ట్యాంక్‌ను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ వేసవి కాలంలో బాపట్ల ప్రజలకి మంచి నీటిని అందించడంలో అధికారులు విఫలం అయ్యారని తెలిపారు. గత నాలుగు రోజుల నుంచి పట్టణంలో వివిధ కాలనీలలో కలుషిత నీటిని అందిస్తున్నారని శుక్రవారం పూర్తి మంచి నీరు సరఫరా నిలిపివేశారన్నారు. ప్రతి సంవత్సరం వేసవి సమయంలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,పరిశుభ్రమైన త్రాగు నీరు అందించాలని ఎప్పటికప్పుడు అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నప్పటికీ తమకేమి పట్టనట్లు డబ్బులు మిగిలే పనులు చేసుకోవటం అధికారులు నిమగ్నమైయ్యారన్నారు. వేసవి సమయంలో తాగునీరు సకాలంలో అందించకపోవడం వలన కొన్ని కాలనీలలోనే ప్రజలు మంచినీటి దాహార్తితో విలవిలలాడు తున్నారన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా నీరు సకాలంలో అందించలేకపోవడం దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన చెరువు నుంచే నీరు అందిస్తున్నారన్నారు. పెరుగుతున్న జనభాకు తగ్గట్టు తాగునీటి చెరువును గత ప్రభుత్వం నేటి ప్రభుత్వం విస్తరించకపోవటం ప్రజల పట్ల చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. వేసవిలో నీటి సరఫరా సమస్యలు లేకుండా సజావుగా చేయాలని,పరీక్షలు చేసిన క్లోరినేషన్ చేసిన మంచి త్రాగు నీరు ప్రజలకు అందించాలన్నారు. కలుషిత త్రాగు నీటి వలన అనారోగ్యం పాలు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి సరఫరాలో పైపుల లీకేజీలు పర్యవేక్షించి వాటిని సరిచేయాలన్నారు. పైపులైన్లు లీకుల పేరుతో కాలయాపన చేయటం తగదన్నారు. అధికారులు ప్రతిరోజు నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వీడి ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సకాలంలో అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు,ముత్తిరెడ్డి శ్రీనివాసరావు,బక్క వెంకట రామకృష్ణారెడ్డి, మామిడి బత్తుల అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనేపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

ఏపీయూడబ్ల్యూజే డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పల్నాడు జిల్లాలో వాస్తవాలను ప్రచురించిన సాక్షి పత్రిక విలేకరులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని సీనియర్ పాత్రికేయులు ఓవి మల్లిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లాలో సాక్షి విలేకరులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ ఎపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్థంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై, విలేకరులపైన అమానుషంగా దాడులు జరపడం, కేసులు నమోదు చేయడం దారుణమని అన్నారు. కావున ఇప్పటికైనా విలేకరులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఏపీయుడబ్ల్యూజే నాయకులు జీఎల్ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె బాజివలి, జిల్లా యూనియన్ కార్యవర్గ సభ్యులు ఎస్ కె అన్ను, ఎపియుడబ్ల్యూఫ్ నాయకులు వెన్నా శ్రీనివాస రెడ్డి, ఎమ్విజె శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె బాబు, ఎపియుడబ్ల్యూజే నాయకులు ఎస్ కె మహబూబ్ భాషా, సయ్యద్ షాకీర్ హుస్సేన్, వేసపోగు రాజు, ఆదినారాయణ, మల్లికార్జున, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూనియన్ నాయకులు అందజేశారు.